








State Council of Educational Research and Training
Andhra Pradesh

www.akshararchana.com



Sri Y.S. Jagan Mohan Reddy
Hon'ble Chief Minister
Andhra Pradesh

Class
# 8

# ACADEMIC CALENDAR
## 2021-22




Dr. Audimulapu Suresh
Hon'ble Minister for Education
Andhra Pradesh

*Redefining teaching, learning and assessment to achieve desired learning outcomes*

Government of Andhra Pradesh
Department of School Education

# DURING COVID-19 PANDEMIC
# LET'S DO OUR PART



**Wash your hands frequently with soap** | **Monitor your temperature twice daily** | **Use tissues when sneezing or coughing** | **Bin litter, used masks and tissues**

## School Health and Wellness



1. Growing up healthy.
2. Emotional Well-being and Mental Health.
3. Interpersonal Relationships
4. Values and Responsible Citizenship
5. Gender Equality
6. Nutrition, Health and Sanitation
7. Prevention and Management of Substance Misuse
8. Promotion of Healthy Lifestyle
9. Reproductive Health and HIV Prevention
10. Safety and Security against Violence and Injuries
11. Promotion of Safe Use of Internet, Gadgets and Media



# CAREER GUIDANCE





Student Login ID : Child ID No. (child info)
Password : 123456
Teachers are requested to disseminate student IDs to the concerned
Teacher Login ID : School UDISE Code t1
Password : 123456





Online free registrations in www.ncs.gov.in for National Career Services of Central Goverment which includes 1000 + carriers, counselling, skill development services and to participate in job mela

Toll free No. : 1800-425-1514
Timings : Tue-Sun : 8.00 AM to 8.00 PM




## School Safety

- Every school must have its own school disaster management plan.
- Inspecting school routes and route safety audit.
- Inspecting school infrastructure.
- Inspecting school environment.
- Awareness of road safety and traffic rules.
- Displaying emergency numbers.
- Emotional and personal safety.
- First-aid kit.
- Fire safety measures.
- Awareness on natural calamities.
- Electrical safety.
- Safety from constructional hazards.
- Safety in the playgrounds and sports activities.
- Laboratory safety.



## School Library

A school library facilitates diverse life skills, thereby enhancing personal development in young children.

It promotes curiosity, innovation, and critical thinking. It endorses desirable study habits in students.

A library is truly integral to the teaching and learning processes.

## MANODARPAN -

Psychosocial Support for Mental Health & Well Being of Students during the COVID outbreak and beyond

National Toll-Free Helpline No.
✆ 844 844 0632

https://manodarpan.education.gov.in

# వార్షిక విద్యా (సిలబస్) ప్రణాళిక 2021 – 22

**ప్రణాళిక యొక్క ఆవశ్యకత:** పాఠశాల విద్యలో తరగతి బోధన పాఠశాల నిర్వహణ అత్యంత ముఖ్యమైన విషయాలు. పాఠశాల నిర్వహించుకోవాలన్నా, తరగతి గదిలో బోధించాలన్నా ఉపాధ్యాయులకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక అవసరం. ఇది పాఠశాల ప్రారంభదినం నుండి మొదలుకొని విద్యా సంవత్సరం చివరి పనిదినం వరకు, ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు ఏయే రోజు, ఏయే కార్యక్రమాలు నిర్వహించుకోవాలి, ఏ సమయంలో, ఏ అంశాలను బోధించాలి, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలి వంటి అనేక విషయాలను ముందే నిర్ధారించుకోవడానికి ప్రణాళిక దోహదపడుతుంది. తదనుగుణంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయా కార్యక్రమాలకు ముందస్తుగా సంసిద్ధం కావడానికి, కార్యక్రమ లక్ష్యాలను సాధించేందుకు ఇది దోహదపడుతుంది.

**2021 – 2022 విద్యా సంవత్సరానికి ప్రణాళిక తయారీ:**

ఈ విద్యా సంవత్సరంలో కరోనా నేపథ్యంలో పాఠశాలు జూన్ మాసంలో ప్రారంభించలేదు. 16 ఆగష్టు నుండి పాఠశాలలు ప్రారంభించబడినవి. అందువల్ల పనిదినముల సంఖ్య మారుతుంది. కనుక తదనుగుణంగా ప్రణాళికను తయారు చేసుకోవలసి ఉన్నది. క్రింద పనిదినాలకు సంబంధించిన పట్టిక ఇవ్వడం జరిగినది.

## నెలవారీ పనిదినాలు

| నెల | ఆగష్టు'21 | సెప్టెంబర్'21 | అక్టోబర్'21 | నవంబర్'21 | డిసెంబర్'21 | జనవరి'22 | ఫిబ్రవరి'22 | మార్చి'22 | ఏప్రియల్'22 | మొత్తం పని దినాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పని దినాలు | 12 | 24 | 17 | 24 | 25/19 | 18/24 | 23 | 24 | 21 | **188** |
| సెలవు దినాలు | 04 | 06 | 14 | 06 | 06/12 | 13/07 | 05 | 07 | 09 | **070** |

**సూచన: సాధారణ సెలవులు, ప్రభుత్వ సెలవులు పాఠశాలలకు సెలవు దినాలుగా గుర్తించాలి.**

## పరీక్షల ప్రణాళిక

| క్ర.సం. | పరీక్ష | సమయం | | ఆన్‌లైన్ అప్‌లోడ్ |
|---|---|---|---|---|
| | | 1–9వ తరగతి | 10 తరగతి | |
| 1. | బేస్‌లైన్ పరీక్ష | మొదటి వారం | మొదటి వారం | |
| 2. | నిర్మాణాత్మక మూల్యాంకనం-1 | సెప్టెంబర్ 30వ తేది లోపు | సెప్టెంబర్ 30వ తేది లోపు | అక్టోబర్ మొదటి వారంలో |
| 3. | నిర్మాణాత్మక మూల్యాంకనం-2 | నవంబర్ 25వ తేది లోపు | నవంబర్ 25వ తేది లోపు | నవంబర్ చివరి వారంలో |
| 4. | సంగ్రహణాత్మక మూల్యాంకనం-1 | 09-12-2021 నుండి 22-12-2022 వరకు | 09-12-2021 నుండి 22-12-2022 వరకు | జనవరి రెండవ వారంలో |
| 5. | నిర్మాణాత్మక మూల్యాంకనం-3 | ఫిబ్రవరి 26వ తేది లోపు | ఫిబ్రవరి 26వ తేది లోపు | మార్చి మొదటి వారంలో |
| 6. | నిర్మాణాత్మక మూల్యాంకనం-4 | మార్చి 31వ తేది లోపు | మార్చి 15వ తేది లోపు | ఏప్రియల్ మొదటి వారంలో |
| 7. | సంగ్రహణాత్మక మూల్యాంకనం-2 | 18-04-2022 నుండి 29-04-2022 వరకు | - | మే మొదటి వారంలో |
| 8. | ప్రీ-ఫైనల్ పరీక్షలు | - | షెడ్యూల్ ప్రకారం | |

పాఠశాలలో పాఠ్యాంశముల అమరికను గతంలో పాఠ్యపుస్తకంలో ఉండే విషయసూచికతో సంబంధం లేకుండా ప్రాధాన్యతా క్రమాన్ని అనుసరించి తయారు చేయడం జరిగింది. పని దినాలు 188 రోజులే ఉన్నందు వల్ల 10వ తరగతికి 20% అలాగే మిగిలిన తరగతులకు 15% సిలబస్‌ను Optional గా ఇవ్వడం జరిగినది. అయితే నిర్మాణాత్మక మూల్యాంకనం ప్రతి పాఠాన్ని పూర్తిగా

భోంచిన తరువాత నిర్వహించే స్లిప్‌టెస్ట్‌ల ద్వారా తరగతిగదిలో జరిగే విద్యా సంబంధిత అంశాలలోనిరంతరం జరుగుతూ ఉండాలి. ఇలా నిరంతరం జరిగే మూల్యాంకనా ప్రగతిని ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటూ ఉండాలి. ఈ ప్రగతిని ఫార్మేటివ్ పరీక్షల ప్రగతి పత్రంలో పొందుపరచాలి. అదే విధంగా సి.ఎస్.ఇ. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఈ విద్యాప్రణాళికలో పాఠ్యాంశాల ద్వారా విద్యార్థులలో అభ్యసనా ఫలితాలు ఏమేమి సాధించాలి అను అంశాలు ఈ క్రింది ఇవ్వడమైనది.

- వినడం, మాట్లాడం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాలు పెంపొందించడానికి సృజనాత్మకత అభివృద్ధి చెందుతుంది.
- పదజాల వినియోగం, అభివృద్ధి చెందుతుంది.
- గ్రహణశక్తి అభివృద్ధి చెందుతుంది.
- జ్ఞానేంద్రియాలు వినియోగం, సమన్వయం చేసుకోగలుగుతారు.
- నిజజీవితంలో వాటిని అన్వయం చేసుకుగోగలుగుతారు. సమస్యలు స్వయంగా సాధించుకోగలగుతారు.
- నేర్చుకున్న విషయాన్ని గుర్తింగలుగుతాడు. వర్గీకరించి, వివరిస్తారు ఉదహరిస్తారు.
- చిత్రాలను గీయగలుగుతారు.
- ప్రకృతిని అభినందిస్తారు. శాస్త్రజ్ఞుల సేవలను అభినందిస్తారు.
- జ్యామితీయ అంశాలను నేర్చుకుని త్రిభుజీకరణ పద్ధతిలో ఎత్తైన భవనాలు, నదివెడల్పు కనుగొనగలుగుతారు.
- నూతన ఆవిష్కరణలు చేయగలుగుతారు.

ఈ అభ్యసనా ఫలితాలను సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. విద్యార్థులు కోవిడ్-19 కారణంగా తరగతి గదికి చాలా రోజులుగా దూరమై ఉన్నారన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు మొదటగా విద్యార్థులతో ఒక మంచి అనుబంధం ఏర్పరుచుకోవాలి, బోధనాభ్యసన ప్రక్రియలు మూస దోరణిలో కాకుండా ఆహ్లాదభరితంగా ఉండాలి. దాని వలన విద్యార్థులు తమ అభ్యసనాన్ని అనందంగా, ఆసక్తిగా, ఆహ్లాదకర వాతావరణంలో పరిపూర్ణంగా కొనసాగించగలుగుతారు.

### ఉపాధ్యాయులపాత్ర:

- విద్యార్థులు ప్రతి అంశంలో అందరూ నిమగ్నమయ్యేలా చేయాలి.
- విద్యార్థులకు పాఠాన్ని అర్థవంతంగా, అర్థమయ్యేలా విశదపరచాలి.
- భాషాపరమైన పాఠాలను అభినయం ద్వారా, గేయాల ద్వారా నేర్పించాలి.
- ఒక అంశంపై విద్యార్థులు స్వేచ్ఛగా, నిర్భయంగా భావప్రకటన చేసే వీలు కల్పించాలి. అభ్యసనా సమయంలో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి వారికి తోడ్పాటు అందించాలి.
- బ్యాంకు, పోస్టాఫీస్‌ల వంటి సంస్థల నుండి సమాచారంను తెలుసుకునే విధంగా ప్రాజెక్ట్‌లు ఇవ్వాలి.
- సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించి, సామాజిక స్పృహను పెంపొందించాలి.
- నిజజీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా, మార్గదర్శకం చేయాలి.

### ఈ వార్షిక ప్రణాళికలోని ముఖ్యాంశాలు:

వార్షిక ప్రణాళికలో ప్రతి పాఠ్యాంశానికి సాధించవలసిన కనీస అభ్యసన ఫలితాలను ఇవ్వడం జరిగింది. వీటిని సాధించడం కోసం ఉపాధ్యాయుడు చేయవలసిన కృత్యాలు, పిల్లలు చేయవలసిన కృత్యాలు అలాగే పిల్లలు బృందంగా ఏర్పడి చేయవలసిన కృత్యాలను సూచించడం జరిగింది. ఇందుకు అవసరమైన భౌతిక వనరులు, డిజిటల్ వనరులను సైతం సూచించడం జరిగింది. ఇవికాక ఉపాధ్యాయుడు తన స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్వతహాగా మరిన్ని వ్యూహాలను రచించి అమలు చేయవలసి ఉంటుంది.

**గమనిక:** ప్రణాళికలో ఏవైనా మార్పులు కాలానుగుణంగా, పరిస్థితులను బట్టి మార్పుచేయవలసి వస్తే, గౌరవ విద్యాశాఖ అధికారులు దానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయడం జరుగుతుంది.

# Index

8th Class



| S.No | Content | Pages |
|---|---|---|
| 1 | Telugu (First Language) | 01-10 |
| 2 | Telugu (Composite) | 11-15 |
| 3 | Telugu (Second Language) | 16-23 |
| 4 | Sanskrit-P1 | 24-32 |
| 5 | Sanskrit-P2 | 33-40 |
| 6 | Sanskrit (Composite) | 41-45 |
| 7 | Urdu | 46-53 |
| 8 | Hindi (SL) | 54-71 |
| 9 | Hindi (FL) | 59-69 |
| 9 | English | 70-86 |
| 10 | Maths | 87-97 |
| 11 | Physical Science | 98-105 |
| 12 | Biological Science | 106-113 |
| 13 | Social Studies | 114-129 |
| 14 | Kannada | 130-135 |
| 15 | Tamil | 136-141 |
| 16 | Odia | 142-159 |
| 17 | Lab Activity, Physical Education, Value Edu, SUPW, Ananda Vedika | 160-171 |

తరగతి: 8 | **పాఠాలవారీ ప్రణాళిక - 2021-22** | సబ్జెక్ట్: తెలుగు

| వారం | పాఠం పేరు | అభ్యసన ఫలితాలు | కృత్యాలు | | | వనరులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | | ఉపాధ్యాయ కృత్యాలు | విద్యార్థి | | | |
| | | | | విద్యార్థి | బృందం | భౌతికం | అంతర్జాలం |
| 1-4 | సంసిద్ధతా కార్యక్రమాలు | | | | | | |
| 5-6 | అమ్మకోసం | పిల్లలు...<br>• ప్రాచీన కవిత్వం పట్ల మక్కువ పెంచుకుంటారు.<br>• ఆదికవి నన్నయ కవితాశైలిని తెలుసుకుంటారు. ఇతిహాస కవిత ప్రత్యేకతను అవగాహన చేసుకుంటారు.<br>• తల్లిదండ్రులు కష్టాల్లో ఉన్నప్పుడు పిల్లలు ఏమి చేయాలో తెలుసుకుంటారు.<br>• ఉదాహరణల ద్వారా ఆమ్రేడిత సంధిని నేర్చుకోగలరు.<br>• గరుత్మంతుని పరాక్రమాన్ని అవగాహన చేసుకుంటారు.<br>• నమ్మకం, ధైర్యం కలిగి ఉంటే దేనినైనా సాధించవచ్చని తెలుసుకుంటారు. | 1. మహాభారత రచన యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం.<br>2. గరుత్మంతుడు తన తల్లి దాస్యాన్ని పోగొట్టిన విధానం తెలుపుట.<br>3. పాఠ్యాంశం బోధనకు అభ్యాసాల సాధనకు అవసరమైన ఉపకరణాలను సిద్ధం చేసుకొనుట.<br>4. విద్యార్థులకు గల పూర్వ జ్ఞానాన్ని, మౌఖిక సమాధానాలను, రాత పనులను పరిశీలించి ప్రగతిని నమోదు చేయుట. | 1. కవిత్రయంలో మొదటి వాడైన నన్నయ జీవితం గురించి చదివి తెలుసుకోవడం.<br>2. తల్లిదండ్రుల పట్ల పిల్లలకు ఉండాల్సిన విలువలను, బాధ్యతలను నేర్చుకోవడం.<br>3. పాఠంలో నేర్చిన కొత్త పదాలను అవగాహనతో సొంతవాక్యాల్లో ఉపయోగించ గలుగుట. | 1. గరుడుని శక్తియుక్తుల గురించి సమూహంగా చర్చ జరపడం.<br>2. తమ తల్లిదండ్రులకు ఏ విధంగా సహాయం చేయదలచారో దాని మీద చర్చ జరపడం.<br>3. కద్రువ కుమారులకు గరుడునికి మధ్య జరిగిన సంభాషణను చర్చించుట. | నన్నయ మహాభారతం (ఆదిపర్వం) గరుత్మంతుని చిత్రపటం అమృత పాత్రను తీసుకువచ్చే చిత్రపటం.<br><br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>1) ఆంధ్ర శబ్దచింతామణి<br>2) ఆంధ్ర మహాభారతం ఆదిపర్వం -నన్నయ | QR code తల్లిదండ్రుల గొప్పదనాన్ని తెలిపే వీడియోలు |
| 7-8 | ఇల్లు-ఆనందాల హరివిల్లు | పిల్లలు...<br>• భారతీయ కుటుంబ వ్యవస్థ లోని గొప్పదనాన్ని అవగాహన చేసుకోగలరు. | 1. ఉమ్మడి, వ్యష్టి కుటుంబాల భేదాన్ని చిత్రాల ద్వారా కథల ద్వారా తెలపడం. | 1. కుటుంబ సభ్యుల మధ్య ఉండాల్సిన సమిష్టి తత్వాన్ని అవగాహన చేసుకొనుట. | 1. సృజనాత్మకంగా చేసే కృత్యాలను ఉపాధ్యాయుని పర్యవేక్షణలో | కుటుంబ వ్యవస్థను తెలియజేసే చార్టులు. | QR code ప్రసిద్ధులైన వారి కుటుంబ పరిస్థితుల వీడియోలు |

| వారం | పాఠం పేరు | అభ్యసన ఫలితాలు | కృత్యాలు | | | వనరులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | | ఉపాధ్యాయ కృత్యాలు | విద్యార్థి | | భౌతికం | అంతర్జాలం |
| | | | | విద్యార్థి | బృందం | | |
| | | • ఇంటి వాతావరణం ఎలా ఉండాలో తమ ఇంటి పరిస్థితులతో పోల్చుకుని అర్థం చేసుకుంటారు.<br>• ఉమ్మడి వ్యష్టి కుటుంబాల మధ్య భేదాన్ని అవగాహన చేసుకోగలరు.<br>• ఇంటికిదీపం ఇల్లాలు నానుడిని, కుటుంబంలో స్త్రీల ప్రాముఖ్యతను తెలుసుకోగలరు.<br>• యాంత్రిక జీవన విధానం వల్ల కలిగే నష్టాలను ఆలోచించగలరు. | 2. ఆశ్రమ ధర్మాలలో గృహస్థాశ్రమం గురించి కథల ద్వారా తెలియజేయుట.<br>3. మహనీయులకు వారి కుటుంబం ఏవిధంగా స్ఫూర్తినిచ్చిందో తెలుపుట. | 2. అసలుకంటే వడ్డీయే ముద్దు' 'కలసి ఉంటే కలదు సుఖం' వంటి వాక్యాల భావనను తెలుసుకోవడం. | సాధించుట.<br>2. మానవ సంబంధాలు, వృద్ధాశ్రమాల ఏర్పాటు ప్రాజెక్టు పనులు చేయుట. | మానవ సంబంధాల కథలు, వ్యాసాలు. | |
| 9 | హద్దులు హద్దులు | పిల్లలు...<br>• ఉపవాచక పాఠం ద్వారా విస్తార, మౌన పఠనాలను అభివృద్ధి చేసుకోగలరు. | 1. పాఠంలోని హాస్య అనుభూతిని సందేశాన్ని వివరంగా తెలియజేయుట | 1. హద్దు మీరిన పనుల ద్వారా కలిగే నష్టాలను స్నేహితులతో పోల్చుకుని అర్థం చేసుకోవడం. | 1. నాటికలోని పాత్రలను బృందాలుగా ఏర్పడి ప్రదర్శన చేయుట. | ఇతర హాస్య నాటికలు.<br><br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>ఎంకిపాటలు<br>-నండూరు సుబ్బారావు | Youtube<br>DIKSHA<br>QR code |

తరగతి: 8

**పాఠాలవారీ ప్రణాళిక - 2021-22**

సబ్జెక్ట్: తెలుగు

| వారం | పాఠం పేరు | అభ్యసన ఫలితాలు | కృత్యాలు | | | వనరులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | | ఉపాధ్యాయ కృత్యాలు | విద్యార్థి: విద్యార్థి | విద్యార్థి: బృందం | భౌతికం | అంతర్జాలం |
| 10-11 | నీతి పరిమళాలు | పిల్లలు...<br>• శతక ప్రక్రియను లక్షణాల ద్వారా తెలుసుకోవడం.<br>• నైతిక విలువలను పెంచే పాఠ్యాంశ ఉద్దేశాన్ని అవగాహన చేసుకొనుట.<br>• శతక కవుల పరిచయం.<br>• పద్యాలను కంఠస్థం చేయగలరు.<br>• సృజనాత్మకత అంశాలను సాధించుట.<br>• ఛందస్సు గురించి తెలుసుకోవడం.<br>• శతక సాహిత్యం వలన సమాజానికి కలిగే ప్రయోజనాన్ని అవగాహన చేసుకోగలరు.<br>• నీతి పద్యాలను, తెలిసిన నీతి కథలతో సరిపోల్చుకుని గ్రహించగలరు.<br>• గ్రంథాలయంలోని ఇతర శతక పద్యాలను చదవడం అలవరచుకుంటారు. | 1. శతక కవులు సమాజానికి ఉపయోగపడిన విధానాన్ని తెలుపుట.<br>2. పద్యాలను ఆదర్శ పఠనంచేసి వివరించుట.<br>3. పద్య భావాలను తెలిపే బోధనోపకరణాలతో అర్థవంతంగా బోధించుట.<br>4. నూతన పదాలను వాక్య ప్రయోగం ద్వారా తెలియజేయుట.<br>5. సరళాదేశ సంధిని ఉదాహరణలతో వివరించుట.<br>6. చందస్సు ఉపయోగాన్ని తెలిపి గణవిభజన నేర్పుట. | 1. పద్యాలలోని నీతిని సొంతమాటల్లో రాయడం.<br>2. తమకు తెలిసిన శతక పద్యాలను గుర్తు చేసుకుంటూ కొత్త పద్యాలను నేర్చుకోవడం.<br>3. వివిధ శతకాలు శతక కవుల వివరాలను తెలుసుకొనుట.<br>4. సమానార్థక పదాలను గుర్తించగలుగుతారు.<br>5. గురు లఘువులను గుర్తించగలుగుట. | 1. పాఠంలోని నచ్చిన పద్యాల గురించి చర్చ జరపడం.<br>2. క్రింది తరగతుల లోని శతక పద్యాలకు ఈ తరగతి పద్యాలకు ఉన్న తేడా గుర్తించి రాయుట.<br>3. ప్రాజెక్టు పని జట్టుగా ఏర్పడి చేసుకుని ప్రదర్శించుట. | శతక మంజరి<br><br>గ్రంథాలయం లోని వివిధ శతకాలు.<br><br>పద్య భావాలను తెలిపే చార్టులు.<br><br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>1) ఏనుగు లక్ష్మణకవి -సుభాషిత రాత్నావళి.<br>2) దాశరథీ శతకం<br>3) శ్రీకాళ హస్తీశ్వర శతకం<br>4) వెంటేశ శతకం -శతక కవులు | QR code<br><br>పద్యాలను రాగయుక్తంగా పాడిన వీడియోలు.<br><br>పద్య భావాలకు సరిపడు నీతి కథల వీడియోలు. |

| వారం | పాఠం పేరు | అభ్యసన ఫలితాలు | కృత్యాలు | | | వనరులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | | ఉపాధ్యాయ కృత్యాలు | విద్యార్థి | బృందం | భౌతికం | అంతర్జాలం |
| 12 | అజంతా చిత్రాలు | పిల్లలు...<br>• యాత్రారచన ప్రక్రియను, నార్ల వెంకటేశ్వరరావు రచయిత పరిచయాన్ని తెలుసుకుంటారు.<br>• విజ్ఞాన విహార యాత్రలు గొప్పదనాన్ని అర్థం చేసుకుంటారు.<br>• భారతదేశ చరిత్ర సంస్కృతి కట్టడాల ప్రాధాన్యం గురించి గొప్పగా ఆలోచించగలరు.<br>• అజంతా చిత్రాలు ఉన్న ప్రదేశాన్ని చేరుకునే ప్రకృతి వర్ణనను ఆస్వాదిస్తారు.<br>• అజంతా చిత్రాలు రూపుదిద్దుకున్న తీరును అర్థం చేసుకొని, చిత్రకారులను ప్రశంసించగలరు.<br>• దగ్గరలోని దర్శనీయ ప్రదేశాల గురించి వర్ణనాత్మకంగా చెప్పగలరు. | 1. విజ్ఞాన విహార యాత్రల ఆవశ్యకతను తెలియజేయడం.<br>2. అజంతా గుహలలోని కుడ్య చిత్రాల గురించి వివరించుట.<br>3. విద్యార్థులు చేసిన సృజనాత్మక అంశాలు, ప్రాజెక్టు పనులు సమీక్షించి దోషాల సవరణ చేయుట.<br>4. అందమైన ప్రదేశాలను చూసినప్పుడు కలిగే అనుభూతిని కలిగించాలి. | 1. భారతీయ సంస్కృతిని గౌరవించుట.<br>2. యాత్రా రచన ప్రాముఖ్యతను గ్రహించి తన ప్రయాణాలను తెలుపుట.<br>3. కొత్త ప్రదేశాలను చూసినప్పుడు కలిగే ఆనందాన్ని పంచుకోవడం.<br>4. వర్ణన ప్రధానమైన కథలను చదివి రాయుట. | 1. విహారయాత్ర గా చేయదగిన ప్రాంతాలను జట్టుగా తెలపడం.<br>2. అజంతా చిత్రాల వంటి ఇతర చిత్రాల గురించి చర్చించడం.<br>3. కర్తరి, కర్మణీ వాక్యాలను జట్టుగా ఉపయోగించి నేర్చుకోవడం. | యాత్రా రచన పుస్తకాలు.<br><br>అజంతా చిత్రాలు వాటి చిత్రపటాలు.<br><br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>1) నార్ల రచనలు<br>2) నరకంలో హరిశ్చంద్రుడు<br>3) వాస్తవమ్ము నార్ల వారిమాట-పద్యాలు -నార్ల వెంకటేశ్వరరావు | అజంతా చిత్రాలు ఉన్న స్థలాన్ని గూగుల్ మ్యాప్స్ ద్వారా వివరించడం |

తరగతి: 8

## పాఠాలవారీ ప్రణాళిక - 2021-22

సబ్జెక్ట్: తెలుగు

| వారం | పాఠం పేరు | అభ్యసన ఫలితాలు | కృత్యాలు | | | వనరులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | | ఉపాధ్యాయ కృత్యాలు | విద్యార్థి | | | |
| | | | | విద్యార్థి | బృందం | భౌతికం | అంతర్జాలం |
| 13-14 | ప్రతిజ్ఞ | పిల్లలు...<br>• శ్రీశ్రీ రచనా శైలిని తెలుసుకుని ఇష్టాన్ని పెంచుకుంటారు.<br>• మాత్రాఛందస్సులోని లయను ఆస్వాదిస్తారు.<br>• శ్రమైక జీవన సౌందర్యాన్ని అర్థంచేసుకొని, సామాజిక స్పృహను పెంపొందించు కుంటారు.<br>• ప్రతిరోజు మనం చూసే, మన చుట్టూ ఉండే వృత్తిపని వారిని, వారి జీవితాన్ని గురించి ఆలోచించగలరు.<br>• వివిధ వృత్తులు వారు వాడే పనిముట్ల గొప్పదనాన్ని గ్రహిస్తారు.<br>• విభక్తులను ఉపయోగించి సమాస పదాలకు విగ్రహవాక్యాలను రాయగలరు. | 1. గీతాన్ని రాగయుక్తంగా పాడుతూ శ్రీశ్రీ ఉద్దేశ్యాన్ని తెలియజేయాలి.<br>2. కష్టపడి పని చేసే వారి పట్ల గౌరవాన్ని కలిగించాలి.<br>3. కార్మికులు కర్షకులు గడుపుతున్న జీవితాన్ని వివరించాలి.<br>4. పాఠ్యాంశ అవగాహనకు అవసరమైన బోధనోపకరణాలను ఏర్పరచుకోవాలి.<br>5. విద్యార్థుల మౌఖిక సమాధానాలను, రాత పనులను, ప్రాజెక్టులను గుర్తించి దోష సవరణ చేయాలి. | 1. పాఠ్యాంశ శైలిని గ్రహించి అవగాహనతో చదివి సారాంశాన్ని సొంతమాటల్లో రాయడం.<br>2. గీత ప్రక్రియను శ్రీశ్రీ కవిత్వాన్ని ప్రశంసిస్తూ మాట్లాడడం, రాయడం.<br>3. పాఠ్యాంశంలోని నూతన పదజాలాన్ని, వ్యాకరణాంశాలను సొంతంగా ఉపయోగించడం. | 1. శ్రీశ్రీ రాసిన కవితలను, గీతాలను సేకరించుట.<br>2. వివిధ వృత్తుల గురించి జట్టుగా మాట్లాడుట. | శ్రీశ్రీమహాప్రస్థానం. శ్రీశ్రీ ఇతర రచనలు.<br><br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>1) మహా ప్రస్థానం<br>2) ఖడ్గ సృష్టి<br>3) సిప్రాలి<br>-శ్రీశ్రీ | రకరకాల వృత్తులను తెలియజేసే వీడియోలు యూట్యూబ్, దీక్ష యాప్, క్యూఆర్ కోడ్ |

| వారం | పాఠం పేరు | అభ్యసన ఫలితాలు | కృత్యాలు | | | వనరులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | | ఉపాధ్యాయ కృత్యాలు | విద్యార్థి | | భౌతికం | అంతర్జాలం |
| | | | | విద్యార్థి | బృందం | | |
| 17 | మధుపర్కాలు | పిల్లలు...<br>• ఆచారాలు సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి కథలు చదవడాన్ని అలవర్చుకుంటారు.<br>• విస్తార పఠనము పట్ల ఆసక్తి పెంచుకుంటారు. | 1. పుట్టన్న దంపతుల మంచితనాన్ని కథ ఆధారంగా తెలియజేయుట.<br>2. మధుపర్కాలు పంపడం కోసం పుట్టన్న చేసిన త్యాగాన్ని వివరించుట. | 1. పుట్టన్నకు ఆచారాల పట్ల ఉన్న నమ్మకాన్ని తెలుసుకోవడం.<br>2. అల్లుడు పాత్రను ప్రశంసిస్తూ పుట్టన్నని గౌరవించడం. | పల్లెటూళ్ళలోని ఆచారాల గురించి చర్చించుట. | రావూరు వారి కథలు.<br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>రావూరి వెంకట సత్యనారాయణరావు | యూట్యూబ్, దీక్ష యాప్. క్యుఆర్ కోడ్ |
| 18-19 | సందేశం | పిల్లలు...<br>• సరళమైన శైలితో సామాజిక చైతన్యాన్ని అందించిన జ్ఞానానందకవి పరిచయాన్ని తెలుసుకుంటారు.<br>• దేశభక్తిని చాటి చెప్పే అంశాలను నేర్చుకొని, దేశంపట్ల బాధ్యతగా ఉండాలని నేర్చుకుంటారు.<br>• భిన్నత్వంలో ఏకత్వంతో ప్రసిద్ధి చెందిన భారతదేశం గొప్పతనాన్ని అవగాహన చేసుకుంటారు.<br>• భారతదేశ కీర్తిని పెంచిన వ్యక్తుల జీవితాలను | 1. ఆధునిక పద్యకవిత్వం పట్ల అవగాహన కలిగించడం.<br>2. విభిన్న సంస్కృతులకు నిలయమైన భారతదేశం వైవిధ్యాన్ని వివరించడం.<br>3. సమైక్యభారతి కవితా సంకలనాన్ని పరిచయం చేయడం.<br>4. పాఠ్యాంశ బోధనకు ఉపయుక్తమైన బోధనోపకరణాల ను సిద్ధం చేసుకోవాలి. | 1. దేశ భక్తిని కలిగి ఉండేందుకు కవి చెప్పిన అంశాలను తెలుసుకుంటారు.<br>2. తమకు తెలిసిన దేశభక్తి గేయాలు పాటలను ఉత్సాహంగా ప్రకటించడం.<br>3. ప్రసిద్ధి చెందిన భారతీయ వ్యక్తులను ప్రశంసించడం.<br>4. పద్యాలకు సొంతంగా | సృజనాత్మకత అంశాలను ప్రాజెక్టు పనిని సమూహంగా పూర్తిచేసి ప్రదర్శించుట. | దేశభక్తి పద్యాలు గేయాలు. సమైక్య భారతి కవితాసంకలనం.<br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>1) దీనబంధు శతకం<br>2) ఆమ్రపాలి<br>3) క్రీస్తు శతకం -సురగాలి తిమోతి జ్ఞానంద కవి | భారతీయ సంస్కృతికి సంబంధించిన యూట్యూబ్ వీడియోలు. |

| వారం | పాఠం పేరు | అభ్యసన ఫలితాలు | కృత్యాలు | | | వనరులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | | ఉపాధ్యాయ కృత్యాలు | విద్యార్థి | | | |
| | | | | విద్యార్థి | బృందం | భౌతికం | అంతర్జాలం |
| | | ఆదర్శంగా తీసుకుంటారు.<br>• జీవ నదుల వలన మన దేశానికి కలిగిన ఉపయోగాన్ని తెలిసి, నదుల అవసరాన్ని గుర్తిస్తారు.<br>• దేశం సమైక్యంగా కొనసాగాలంటే ఎలాంటి పరిస్థితులు ఉండాలో నేర్చుకుంటారు. | 5. విద్యార్థులను మౌఖికంగా పరీక్షించి ప్రగతిని నమోదు చేయాలి. | భావాలను రాయడం.<br>5. పదజాలం కృత్యాలను పూర్తి చేయడం. | | | |
| 20-21 | సంస్కరణ | పిల్లలు...<br>• నండూరి రామమోహనరావు రచయిత పరిచయం తెలుసుకుంటారు.<br>• సంపాదకీయ వ్యాసం ప్రక్రియను దినపత్రికల ఆధారంగా అవగాహన చేసుకుంటారు.<br>• వార్తా పత్రికలలోని వ్యాఖ్యలు, సంపాదకీయ వ్యాసాలు పట్ల అభిరుచిని పెంచుకుంటారు. | 1. ప్రముఖ సంఘసంస్కర్తలను వారి కృషిని తెలియజేయాలి.<br>2. ప్రతిరోజూ పత్రికలలో వచ్చే వార్త వ్యాఖ్యలను ప్రత్యక్షంగా చూపాలి.<br>3. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు వివరించాలి.<br>4. సమాజం పట్ల బాధ్యత గా ఉంటూ | 1. సాంఘిక దురాచారాల గురించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండటం.<br>2. పత్రికల్లోని వ్యాఖ్యలను చదివి పెద్దలకు తెలియజేయడం.<br>3. వరకట్న నిర్మూలన కోసం చేయవలసిన పనులను తెలుసుకోవడం. | 1. వరకట్న దురాచారం గురించి పోస్టర్ రూపొందించుట.<br>2. సంఘసంస్కర్తల చిత్రపటాలు సేకరించి ప్రదర్శించుట. | గ్రంథాలయం నుండి వార్తాపత్రికలు. సంఘ సంస్కర్తల ఫోటోలు.<br><br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>1) విశ్వరూపం<br>2) నరావతారం<br>3) విశ్వదర్శనం -నండూరి రామమోహనరావు | రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం వంటి వారు సంఘసంస్కర్తలుగా ఎదిగిన వీడియోలు |

| వారం | పాఠం పేరు | అభ్యసన ఫలితాలు | కృత్యాలు | | | వనరులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | | ఉపాధ్యాయ కృత్యాలు | విద్యార్థి | | భౌతికం | అంతర్జాలం |
| | | | | విద్యార్థి | బృందం | | |
| | | • బాల్యవివాహాలను నిషేధించిన 'శారదా శాసనం' అవసరాన్ని గుర్తిస్తారు.<br>• వరకట్నం వంటి దురాచారాల వలన కలిగే నష్టాలను చెప్పగలరు. | దురాచారాలకు దూరంగా ఉండాలని తెలియజేయాలి. | 4. ఆచారాలలో మంచి చెడుల విచక్షణను అవగాహన చేసుకోవడం. | | | |
| 22-23 | హరిశ్చంద్రుడు | పిల్లలు...<br>• గాన యోగ్యమైన ద్విపద ప్రక్రియను, ద్విపదకు పునర్జీవం పోసిన గౌరనను తెలుసుకుంటారు.<br>• హరిశ్చంద్రునికి ఉన్న ఉత్తమ లక్షణాలను అవగాహన చేసుకుంటారు.<br>• సత్యం పలకడం వలన కలిగే ప్రయోజనాలను తెలుసుకొని ఆచరిస్తారు.<br>• హరిశ్చంద్రుని విశేషణాలును బట్టి తన రూపాన్ని, వ్యక్తిత్వాన్ని ఊహిస్తారు.<br>• వ్యక్తిత్వ విలువలతో గొప్పవారుగా మారే తీరును తెలుసుకోగలరు. | 1. గౌరన కవితాశైలి నీ పద ప్రయోగాలను వివరించాలి.<br>2. వశిష్ఠుడు దేవేంద్రుని సభలో ప్రకటించిన తీరును నాటకీయంగా ప్రదర్శించాలి.<br>3. షోడశ మహా దానాలు జరిగే హరిశ్చంద్రుని దాతృత్వాన్ని తెలియజేయాలి.<br>4. కవిత్వంలో అలంకారాల ప్రాధాన్యత లక్షణాలను ఉదహరించి చెప్పాలి. | 1. ద్విపద పద్యాలలో ఉన్న సౌలభ్యాన్ని గ్రహించడం.<br>2. హరిశ్చంద్రుని వంటి మంచి లక్షణాలు ఉన్న వారి గురించి ఆలోచించడం.<br>3. చక్రవర్తుల భావనను తెలుసుకోవడం.<br>4. పాఠ్యాంశ సారాంశాన్ని సొంతమాటల్లో రాయడం. | హరిశ్చంద్రుని విశేషణాలు ఆధారంగా ఒక నాయకుడిపై వ్యాసం రాయుట.<br><br>సత్యాన్ని తెలిపే కథలు, పద్యాలు సేకరించి ప్రదర్శించడం. | గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము.<br><br>ఇతర ద్విపద కావ్యాలు.<br><br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>1) హరిశ్చంద్రోపాఖ్యానం<br>2) నవనాథ చరిత్ర -గౌరన | యూట్యూబ్, దీక్ష యాప్. క్యూఆర్ కోడ్ |

తరగతి: 8 **పాఠాలవారీ ప్రణాళిక - 2021-22** సబ్జెక్ట్: తెలుగు

| వారం | పాఠం పేరు | అభ్యసన ఫలితాలు | కృత్యాలు | | | వనరులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | | ఉపాధ్యాయ కృత్యాలు | విద్యార్థి | | | |
| | | | | విద్యార్థి | బృందం | భౌతికం | అంతర్జాలం |
| 24-25 | భూదానం | పిల్లలు...<br>• పాదయాత్ర అంటే ఏమిటో? పాదయాత్రను ఎవరెవరు ఏయే సందర్భాల్లో చేస్తారో తెలుసుకుంటారు.<br>• ప్రకృతిలో భాగమైన భూమిని 'భూదాన ఉద్యమం' ద్వారా అందరికీ సమానంగా పంచ డాన్ని అభినందిస్తారు.<br>• వినోబా భావే 'భూదాన ఉద్యమం' ద్వారా సాధించిన విజయాన్ని అవగాహన చేసుకోగలరు. | 1. వినోబా భావే భూదాన ఉద్యమానికి పాదయాత్రను ఎంచుకోవడానికి కారణాలను వివరించాలి.<br>2. సమిష్టి వ్యవసాయం ప్రత్యేకతను ప్రయోజనాన్ని తెలియజేయాలి. | 1. భూమిని దానంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిన వారిని ప్రశంసించడం.<br>2. పదజాలం, భాషాంశాలను ఆసక్తితో పూర్తిచేయడం. | 1. గొప్ప దాతల వివరాలను సేకరించి ప్రదర్శించండి.<br>2. భూదానం ఆవశ్యకతను వివరిస్తూ పోస్టర్ తయారు చేయడం. | వినోబాబావే పాదయాత్ర చిత్రాలు.<br><br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>సత్యశోధన -గాంధీ<br>ఆత్మ కథ<br>-వేమూరి రాధాకృష్ణ మూర్తి | యూట్యూబ్, దీక్ష యాప్. క్యుఆర్ కోడ్ |
| 26 | స్ఫూర్తి ప్రదాతలు | పిల్లలు...<br>• వివిధ రంగాలలో గొప్పగా రాణిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచిన వ్యక్తులను గురించి తెలుసుకుని స్ఫూర్తిని పొందుతారు.<br>• ప్రపంచ స్థాయిలో ఉన్నతంగా ఎదిగిన వారిని ప్రశంసించడం అలవాటు చేసుకుంటారు. | 1. సాహసంతో సాధించిన మల్లి మస్తాన్ బాబు, వ్యాపార దిగ్గజం సత్య నాదెళ్ల, కళా తత్వవేత్త డాక్టర్ సంజీవదేవ్‌ల విజయగాథలను తెలియజేయాలి. | 1. స్ఫూర్తివంతమైన వారి జీవన పయనాన్ని తెలుసుకోవడం.<br>2. సామాన్య స్థాయి నుండి గొప్పగా ఎదిగిన వారి నుండి స్ఫూర్తి పొందడం. | విస్తార, మౌన పఠనాలను అభివృద్ధి చేసుకోవడం. | మల్లి మస్తాన్‌బాబు, సత్య నాదెళ్ల, డాక్టర్ సంజీవదేవ్ చిత్రాలు. | యూట్యూబ్, దీక్ష యాప్. క్యుఆర్ కోడ్ |

తరగతి: 8 **పాఠాలవారీ ప్రణాళిక - 2021-22** సబ్జెక్ట్: తెలుగు

| వారం | పాఠం పేరు | అభ్యసన ఫలితాలు | కృత్యాలు | | | వనరులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | | ఉపాధ్యాయ కృత్యాలు | విద్యార్థి | | | |
| | | | | విద్యార్థి | బృందం | భౌతికం | అంతర్జాలం |
| 28 | జీవ గడియారాలు | పిల్లలు...<br>• పాఠం ద్వారా శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన భావనలను తెలుసుకోగలరు.<br>• 'సర్కేడియన్ రిథమ్స్', 'డయర్నల్ రిథమ్స్' ద్వారా జీవుల గురించి అవగాహన పెంచుకుంటారు.<br>• పెంపుడు జంతువుల ఆధారంగా జీవ గడియారాలను అర్థం చేసుకోగలరు. | 1. జీవులలో సమయానుగుణంగా సాగే లయల గురించి ఉదాహరణలతో బోధించాలి.<br>2. పక్షులు, మొక్కలు వంటివి కృత్రిమ వాతావరణంలో కూడా సహజంగా ప్రవర్తించడం చూపాలి. | 1. గడియారాలు పాఠ్యాంశాన్ని విస్తార పఠనం చేయడం.<br>2. తమకు తెలిసిన విషయాలతో పాఠం లోని విషయాలను పోల్చుకోవడం. | శాస్త్ర పరమైన అంశాలకు చార్టులు తయారు చేయడం. | | |
| 28 | గుశ్వం | పిల్లలు...<br>• జానపద గాథలలో పరమానందయ్య గారి శిష్యుల కథలకు ఉన్న ప్రత్యేకతను గమనిస్తారు.<br>• నాటికలోని పాత్రల ద్వారా హాస్యానుభూతిని పొందుతారు.<br>• జానపద కథలను చదవడం అలవాటు చేసుకుంటారు. | 1. పరమానందయ్య గారి శిష్యుల కథలో ఉన్న హాస్యాన్ని పండించాలి.<br>2. గుశ్వం నాటిక లోని పాత్రల సంభాషణలను విద్యార్థుల చేత భావయుక్తంగా మాట్లాడించాలి.<br>3. గురు శిష్యుల సంబంధాన్ని గుశ్వం ద్వారా వివరించాలి. | 1. గుశ్వం ద్వారా హాస్యనటుల పట్ల ఆసక్తి చూపడం.<br>2. శిష్యుల అమాయకత్వాన్ని సొంతమాటల్లో చెప్పడం. | గురువు, శిష్యులుగా అలంకరించుకొని నాటకాన్ని ప్రదర్శించడం | జానపద కథలు. పరమానందయ్య గారి శిష్యులు కథలు.<br><br>**సంప్రదించవలసిన గ్రంథాలు:**<br>పసిడి తెర<br>-ఏడిద కామేశ్వరరావు | పరమానందయ్య గారి శిష్యులు కథ" తెలుగు సినిమా |
| 29-31 | | పునఃశ్చరణ | -- | -- | -- | -- | -- |